కృష్ణానంద రామాయణము



[illegible]
1911

శ్రీ




# కర్ణానందదాయిని

—:o:—



అనుసీగ్రంథము

విశాఖపట్నంజిల్లా అనకాపల్లివాసుండగు

## బి. బాలాజీదాసునిచే

వ్రాయబడి

అనకాపల్లి

శ్రీ వేంకటరమణవిలాస ముద్రాగారంబున

ముద్రింపించి ప్రకటింపబడినది.

మొదటికూర్పు 500 ప్రతులు.

1911

*Registe d Cop -right*

Price 0-6-0 దీనివెల 0-6-0

శ్రీ

# కర్ణానందదాయిని

-:o:-

అను నీతిగ్రంథము

విశాఖపట్నంజిల్లా అనకాపల్లివాసుండగు

బి. బాలాజీదాసునిచే

వ్రాయబడి

అనకాపల్లి

శ్రీ వేంకటేశ్వరవిలాస ముద్రాగారంబున

ముద్రింపించి ప్రకటింపబడినది.

మొదటికూర్పు 500 ప్రతులు

1911



Price 0-6-0 దీనివెల 0-6-0

## పీఠిక.

చదువరులారా!


నేను పెక్కుచోటుల హరికథామధ్యంబున రసవంతంబులగు పద పద్యంబుల నుపన్యసింప నవి కొందఱు కొత్తవారైనను హాస్యాస్పదంబగు పద్యంబులవని వ్రాసి యిమ్మని బాధించుచుండిరి. అంత యుగధర్మమిట్టిది యని యెంచి కాలానుసరణ మొనరింప నీవిధంబున వ్రాసితి నిందుగల పద్యంబులు కథాంతరమందప్పుడప్పుడు నుపయోగింపవచ్చును. మఱియు నిందు నక్కడక్కడ దోషములున్నచో చక్క-జేసి యుపయోగించెడిభారము చదువరులపై విడిచితిని.

అనకాపల్లి, విశాఖపట్నంజిల్లా.

బుధజనవిధేయుడు,
బి. బాలాజీదాసుడు.

ఈదిగువనుదహరించిన గ్రంథములు విశాఖపట్నంజిల్లా అనకాపల్లి వాసుండగు బి. బాలాజీదాసునకు వ్రాసినవచ్చును.

| | | రూ. అ. పై. |
|---|---|---|
| 1 | నలచరిత్రము ... | 0—6—0 |
| 2 | ప్రియంవద ... | 0—6—0 |
| 3 | హరిశ్చంద్ర ... | 0—6—0 |
| 4 | సీతాకళ్యాణము ... | 0—6—0 |
| 5 | ద్రౌపదీమానసంరక్షణము ... | 0—6—0 |
| 6 | సూరదాసుచరిత్రము ... | 0—4—0 |
| 7 | జయప్రద అనగా పురూరవచరిత్రము ... | 0—6—0 |
| 8 | హరికథాయితిహాసమంజరి మొదటిభాగము ... | 0—4—0 |
| 9 | డిటో. రెండవభాగముఅచ్చులోనున్నది ... | 0—4—0 |
| 10 | గయోపాఖ్యానము డిటో. ... | 0—6—0 |
| 11 | కర్ణానందదాయిని ... | 0—6—0 |
| 12 | బాలసుందరచరిత్రము మద్ది రంగనాయకవిరచితము: | 0—4—0 |
| 13 | సారంగధర సూరాబత్తుల సూర్యనారాయణగారివిరచితము. ... | 0—6—0 |
| 14 | కుచేలచరిత్రము సుదర్శనదాసవిరచితము ... | 0—8—0 |
| 15 | కణ్ణన్ చరిత్రము డిటో. ... | 0—8—0 |



శ్రీ



# కర్ణానందదాయినీ

—:○:—

శా॥ శ్రీవైకుంఠులు కందుకంబు గరనీరేజంబులన్బట్ట రా ।
శీవాస్త్రాంతకవైరిసూదనునిచే చెండావలన్ద్రోవ ప ।
ద్మావక్షోజము బంతియన్న భ్రమచేతన్ హస్తముంజాచి బల్ ।
శీవిన్బట్టినయట్టి పూవిల్తుతండ్రిన్గొల్తు మోక్షార్థినై ॥

### జారప్రౌఢ—అన్యాపదేశము

గీ॥ పథిక ! పుస్తకధర ! కొంతవడినిలువుము ।
వైద్యశాస్త్రమా ? గణితమా ? వైద్యశాస్త్ర ?
మైన నాయత్త ! గుడ్డిది యన్యదేశ ।
గమనుడయ్యెను నాభర్త గణితమైన ॥

ఉ॥ ఆయనలేదు గ్రామమున నత్తయు మామయు నిద్రపొందినా ।
రాయలనూచినన్గుకుండెను మాతసయుండు నిద్రలో ।
నీయడు వీపుబాధలికనేధరియింపగజాల వేగర ।
మ్మా యిటుబీరపాదుదరి నూనమునదాలిచి దాగియున్న బూ ।
చీయనిబిల్చె జారపరసీకుహనేత్ర రహస్యభావలన్ ॥

### మూర్ఖప్రభుదర్శనలాభము-అన్యాపదేశము

కం॥ మానుగదూరమునల్లన ।
గానుండుటజూచి తేటికరియనుభ్రమచే ।
దానముగొననానక్తిని ।
బూనికతోబోవ దున్నపోతయ్యెనుమా ॥

భర్తనమీవమందున్నవాడిని చేపలబట్టువాడు యెరచేపలమీఁద కొట్టి మీనయ్యాయను విటునకన్యాపదేశంబున పొమ్మని సూచించుట.

ఉ॥ మోసముగల్గు వేమ్రుతలిపొమ్ము భవత్పదసంబు చేర పే।
రాసవహించి యాత్మభవయాతనచేతను వచ్చితీవు నా।
కోసముకాకు నీకుబ్రతికూలుడు నాయధికారివచ్చె సం।
తోసముగా భవత్ప్రియలతో గమనింపుము మీనమిత్రమా॥

అన్యాపదేశములు.

ఆ॥ సీ॥ మాలకాకులార ! యాలపురుగులార !
కొంగలార ! గుడ్లగూబలార ! ।
వాయిమూసివినుడు కోయిలపల్కెడి ।
మధురమైన పంచమస్వరంబు ॥

చ॥ మలయగిరిన్వసించు పెనుబ్రాకులు గంధపుచెట్టు స్పర్శనా।
పొలుపునుదాల్చి మొల్లరకుమోదమొసంగును వేయివత్సరం।
బులు సివసించినప్పటికి బొంగువెదుళ్లకు దత్సువాసన।
గ్గలుగవు కారణంబగయగా దమలోపలసారముండమిన్ ।

ఉ॥ మాయురె మానమూనుటలు మానివచింపుమి నేడు పంచమ
స్థాయిని లేనిచో పరభృతంబని నిన్నెఱుంగనేర్తురే ।
ఆహా యెడ మానవుల్వటమహీజమునన్వసియించియున్న ఆహా।
వాయసకోటిలోన సితమై ఖరిలీలజరించు కోకిలా ! ॥

ఉ॥ నీకువివేకమున్నగన నేర్తువు సద్గతి వేమమున్నచో ।
లోకులునిన్ను సాధువులలోగణియింతురటంచు నక్కటా ।
యాకులమేయుచుంజలము నానుచు మౌనముదాల్చి కాయము।
న్వీకరమైనగడ్డమును బెంచిచరింతువు వెఱ్ఱిమేకమా ! ॥

చ॥ పునుగు జవాజి కుంకుమము పూసినచస్తవతోడనున్న వ।
వనయునవెల్ల మోహమునమద్దునస్నానము సేయజాది నీ।
తనువలరూపవాసనల దాల్చనటంచు బిలాశయంబులో।

మానుగు మనుంటివబ్జజుడు మున్నెలిఖించెను నల్వమీకులం|
బున జనియించువారలకు బాధ్మిక లాభము లేదు కాపులా ||

ఆ॥ వె॥ బూతిపిల్లిగడ్డ పూజలోవాడు |
చంద్రుడు చిన్నదైనద్విజనులు |
గార్ధభవృషణంబు గనటకగొప్పదై |
యున్ననేమి విప్రయోజనంబు |

ఉ॥ కమ్మరిగడ్డపారగాని. గొబ్బున ద్రవ్వి ఖరంబుమీదనం|
బ్రమ్మునకంటి తెచ్చి తన పాదయుగమ్మున ద్రొక్కి త్రొక్కి చ|
క్రమ్మునవైచి త్రిప్పి యనలమ్మునదగ్ధమొనర్చిపెట్టిక |
ట్టమ్ములకైన నేగడువిచారము నొందుటలేదుగాని హా |
సమ్మునబట్టి మానినులు చట్టునమొట్టుదురందుచేత డం|
దమ్మలతమ్మిలో జలకణంబుగతిం దపియించుచుండినా |
జమ్మకుమారు లీనులపవాదము లెప్పుడు చేసినారొ కో|
సమ్మున స్త్రీలకిట్టియులవాటొనరించెను తామ్రపాత్రమా||

రిఫారమర్సుసంగతి.

సీ॥ బొట్టిడమానింగు జట్టునపేకింగు ముందరత్రాపింగు మురియు
చుండు | పావుకగోయింగు సారాయిత్రింకింగు వీధుల రోలింగు
వెలయుచుండు | నదులకుషైరింగు మదవతులలుకింగు పకపక
లాఫింగుబరపుచుండు | కనుసంజ్ఞమేకింగు గరిలతో స్మోకింగు కర
ములషేకింగు జరుపుచుండు | సందులవాకింగు సతులకై వెయి
టింగు ప్రక్కనస్లీపింగు ప్రబలుచుండు | కాలు స్టాకింగు కైకట్టి
టింగు యాస్నోసీకింగు లలరుచుండు | కహికహీ కేకింగ నం
జడియాటింగు సిగరెట్లు స్మోకింగు చెలగుచుండు | వింతగానటాకింగు
జంతులషూటింగు లలకార్డుప్లేయింగు నెలువుచుండు
గీ॥ ఇట్టికర్మలొనర్చుచునెవరికెన్న |
వారుగానక పెద్దలపగిదివఛలు|

పాడుబొమ్మలనర్పింపఁగూడదంచు।
పలుకుదురుకొంతమందిరిఫారమర్సు॥

సీ॥ తమకులాచారపద్ధతులెల్లవిడనాడి పరమహర్షమునరిఫార్మమంటు।
రూమునకరుదెంచి రూకలనర్పించి యెలమిబట్లక్సులో నెక్సిలెం
టు। ప్రాంచి పుస్కీ బీరు వైను బీఫముక్క లిమ్నెడ్డు సోడా
కోడిగుడ్లు వాంటు। అరిపుచ్చుకొనికోడ్డులనుజోగుచు న్యారసు దరీ
మణులపాసులకు వెంటు।

గీ॥ సరససల్లాపములరాత్రిజరిపివచ్చి।
రంగుకోటులువేసిమీాటింగుజేసి।
పాడుబొమ్మలనర్పింపగూడదంచు।
పలుకుదురుకొంతమది రిఫారమర్సు॥

ఉ॥ సామలపాటవిన్న మదిచంచలమవునిక సానిమేళముల్।
మామడటంచు సత్సభలమాటలనాడుచు వేమువుంగులన్।
బూనిపెళ్లివేళ నటబోయివధూటులమోజుపానకం।
బౌనురిఫారమర్లగన నద్భుతమయ్యెమిత్రరత్నమా।

## తాగుబోతుల లక్షణము.

సీ॥ దాని మొదర్చు రాధాకుమారునిపోల్కి నొరిగంతులిడు ..ంజనేయు
పోల్కి। గుటకవిద్దురబోవుకుంభకర్ణుని పోల్కి। కిందుదిరిదోల్లు
పందిపోల్కి। అతిమధురోక్తులనాడు ..ముల పోల్కి ..దిమ్మరు
చునుండు కాకిపోల్కి। వేమర ..ములరావిచు ..వణుపో
ల్కి కొంటెజపముసేయు..పోల్కి॥

గీ॥ కల్లుసారాయిలను దానయెల్లు..అది।
..ట్టె నాడీవిధంబునసాచరించు.
అన్యులెఱుగనేరరు తెలియుగ..ట్టి।
త్ర్యాటిపోగలవారలాడో సుమహిమ॥

ఝుంఝూటి—త్రిశ్రగతి.

బ్రింగ్, బ్రింగ్, బ్రింగ్, టాడి, విత్, మటన్, పకోడి ॥బ్రిం॥
వెరి, గూడ్, టు, బాడి, డోంటు, ఫర్ గెట్, మైలేడి, ॥బ్రిం॥
ప్లీజ్, ప్లీజ్, కమిన్, షట్, ది, డోర్, ఆఫ్, ది, హాట్
ఎండ్, బిగ్, చిమ్నిపుట్, హియరాఫ్టర్, వుయి, షల్, మీట్ ॥బ్రి॥
సీ, సీ, మై, బ్యూటి, డిసీజాల్, మై, పార్టి,
వుయి, మస్ట్, ప్రే, ఆల్మయిటి, ఇటీజ్, అవర్, డ్యూటి ॥బ్రిం॥
ఈచ్, టేక్, కన్, పన్, డోస్, డోంట్గో, బియాండ్డి, ప్యాస్
ఐ, యామ్, కింగాఫ్, మెడ్రాస్, కైండ్లి, సే, టు, బాలాజిదాస్ ॥బ్రి॥

నహుషునిచరిత్రము.

ఉ॥ బలశాసనుడు బ్రహ్మహత్యచేయ మున్ను యోగమై బిసమున దాగియుండ। నహుష మహారాజు నయమున శతమేధములుచేసి యింద్రత్వమునువహించి। అన్నిభోగంబుల ననుభవింపుచు శచీదేవిని గోరగా దిగులుతోడ। తరుణి సురగురుతోడ నరవరు దుశ్చింత విన్నవింపగ మునివిభుడుసూచి।

గీ॥ ముందు పురుహూతు పల్లకిన్మునులు మోయు।
చుండదాను మాయిలు సేరుచుండగాను।
యేసతనికడ కరుగుట నెఱుగననుచు।
వార్త బంపుమనంగ నవ్వారిజాక్షి॥

గీ॥ కబురు బంపగ నహుషుడు గౌతుకమున।
బల్లకినియెక్కి తపసుల బట్టుమనిన।
మునులు సర్పోభవాయని మోయుచుండ।
సందముగ గోడచిలువయైక్రిందబడియె॥

వీణచేబూనివచ్చిన బ్రాహ్మణుని గొల్లవాడుచూచి.

ఉ॥ (గొల్ల) కాశికిబోతివో బమడ కాయిడిదెస్తివొ
(బ్రా) కాదువీణ।

(గో) యబ్బోశిరో నేను దానిగని బోల్పగి నేస్తును కాదు కామునీ॥
వాశిగమాడుతా వదియున్నైనను బూనికనూదువిరాయనెన్।
బేళలమైనగానరుచి వీసమెఱుంగరు మూఢమానవుల్॥

నారదుడు లక్ష్మినాలోకించి.

మ॥ వనితా! దాతల మందిరంబులవసిన్వాసార్హమైయుండగా।
చని లోభిష్ఠుల చెంతనుండుటది నీచంబన్న శ్రీయిట్లనెన్।
దనయా! సన్మతి చుల్కనన్ గనిరి దాతల్లోభి పూజ్యంబుగా।
గనె.గానన్ వరియింతు వానిగృప లోకంబందు గానప్రియా॥
నార-కం॥ జగతిని లోభులు గౌరవ।
ముగ జూచెదరంచు మోదమున నేగెదవో।
మగువా! వన్నె చెడున్బర।
గగ రాగిని జేరు పసిడికై వడి దలపన్॥

పడచు పెండ్లమును ముసలిమగడు చూచి.

ఉ॥ ఇంతిరో! పెండ్లికాలమున నిచ్చిన సొమ్ముదు గంగరాదు పూ।
బంతిరో! నీవయింగలుగు భ్రాంతియుబోదు శరీరమందు ర।
వ్వంతయుశక్తిలేదు పరమాత్మునిపై మదినిల్వబోదు నీ।
తంతువుతోడనైనను శతాబ్దములీభువినుండు గోమలీ॥

అత్తకోడండ్రజగడము—లక్ష్మీ సరస్వతులు.

సీ॥ వనజమందిర భారతినిజూచి నినునుపాసన జేయువారు నా సదనము
నకు। రాకతప్పదుగాన నీకుగౌరవము లేదనిపల్క వాగ్దేవి యత్త
నుగని। నీవున్నచోటను నేను లేకుండిన పశుసమానులనుచు బ
లుక దమ్మి। చూలి విలోకించి చూలి తల్లులపోరు వారింప నూ
హించి వారిగాంచి।
గీ॥ కలహమొందుట మీకిదిఘనముగాదు।
తలపనిరువురకును హెచ్చు తగ్గు లేదు।
గాని మీరున్నచోట నజ్ఞానమున్న।

సార్థకములేదుచూడ యథార్థమిదియే।

మునలివానికి పెండ్లి జేయు నూహించవెంచిన బాలిక తోడిబాలికతో.

ఉ॥ నీరజగంధి నాదు జననీజనకుల్ ధనకాంక్షచేత నం।
సారసుఖంబెఱింగి మనసంగలయట్టి యొకండకొక్క టక్కటా!।
పేరిమినొక్క వృద్ధునకు బెండిలిసేయగ నన్ను నెంచి యు।
న్నారు మరాళరాజగమనా! ధనధాన్యమహత్వమెట్టిదో।

వైదికీసరసము.

గీ॥ అఖిలవేదాధ్యయన శుద్ధమైన నాయ॥
ధరమునకు సంతుదోసము దగలనీకు।
కొఱుక నీక్షిచ్చగిలదేని కులుకులాడి।
యెడమచెవి గొఱుకుము దీనికెగ్గునెంచ॥

హరికథలలో చుట్టలుగాల్చువారికింగలలాభము.

చ॥ గురువరనృత్యగీతములు గొబ్బున వారిదధూళిరోమణుల్।
జరుపగ కాగడల్గొనిన చాకలులేకురితంబొనర్చి యుం।
కరణినిబుట్టరో దెలుపగా వలెనన్న గురుండువల్కె సా।
దరమున సత్కథల్ జరుగు తావుల జుట్టలుగాల్చువారలే।
ధరరజకాళియై కొరవిదయ్యములై జనియింత్రు వాసవా!।

లోభివానిని దర్శింప గలిగినట్టి యాదరణ.

సీ॥ ప్రేమతో నాప్రభువేమిచ్చెనంటిరా యూరనుండుటకునై చేర
నిచ్చె। చలిచేతవడకుచు వలువలేదన్నంత కదువడి చేతులు ము
డవనిచ్చె। ముష్టికైపోన్నారు బోయి క్రమ్మఱరాగ దరిలగొట్టక
సింట జొరవనిచ్చె। కదుడప్పిచేడన్ని గంజిబోయువటన్న బావి
లోపలనీరు ద్రావనిచ్చె॥
గీ॥ ఇట్టిత్యాగినిజూడబో మితనికితడ।
సాటిగాకన్యులిగతి సలుపగలరె॥

సరసగుణసముదాయ సజ్జనవిధేయ ।
త్యాగవిజితరాధేయ సద్భాగధేయ ।

కలియుగ హరిదాసులసంగతి.

చ॥ సరసతసున్న తెల్పుటకు సాహితిశూన్యము సజ్జనాళిపై ।
గురుతు వహి శక్కి దైవమునుగొల్చుటనాస్తి శిరోజపుంజము ॥
ల్వరివిగదిద్ది వేషములువేయుచు మోరలనెత్తి వీధులం ।
దిరిగెడి దాసులెట్లు భవదీయపదంబుకు గందురీశ్వరా ॥

సీ॥ బాజాలమాటలి పదపద్యములువ్రాసి తగని గర్వమునొందు దా
సుడొకడు । ధనముసంపాదించి దానికై వారకాంతలకు సమర్పిం
చు దాసుడొకడు । విధవలదరిజేరి వేబూటకములాడి ద్రవ్యమా
ర్జించెడి దాసుడొకడు । తనకథ పండితుల్వినదగినదని యాత్మస్త
వంబొనరించు దాసుడొకడు । కోర్టులో వాదించి పార్టీలపైని పద్య
ముల్లల్లి చదివెడి దాసుడొకడు । తనకులస్థులచెంత తగని టప్పా
గొట్టి తగుమెప్పునొందెడి దాసుడొకడు । సభకు బటమునకు
సాష్టాంగముగ మ్రొక్కి త్రాగిలేనగలేని దాసుడొకడు । బట్టతె
రువుదెచ్చి దిట్టంబుగానవ్వుదీసి చెప్పకనేగు దాసుడొకడు ।

గీ॥ తక్కినటువంటి దాసులలెక్కసేయ ।
నేల యిటువంటివారు నీలీలబాడి ।
ద్రవ్యమార్జించుటయెగాని ధర్మవర్త ।
నంబుమానిరి శాశ్వతానందరూప ॥

కలియుగపురుషులస్థితి.

గీ॥ జగముదేలెడి మేటిరాజన్యులైన ।
ధనముగలవారలైన విద్వాంసులైన ।
దీనులయిన సత్పురుషజ్ఞానులైన ।
స్త్రీలకడ బూరుషులు బానిసీలుగారె ।

ఉ॥ మోనవుగాంగ్రము మంత్రులలు మూఢశిరోమణులౌ వకీళ్లు వి।
శ్వాసము లేనిక్లర్కులపసత్యమనీషులమీాన్లు మర్త్యులం।
గాసిలిబెట్టు ఖంటులనుకంపవహింపని నేలజేదులా।
ఫీసునగూడియున్న నిరుపేదలకార్యము లెట్లు బాగగున్।

ఇద్దరుభార్యలుగలవానియవస్థ.

గీ॥ ఒకనికిద్దరుపెండ్లములున్న బ్రతుకు।
వీధిలోనుండు నొకదానివిసువవలయు।
పడుచుసతి తెల్లవెంట్రుకల్బట్టిలాగ।
వృద్ధసతి నల్లవెంట్రుకల్పెరికివేసె॥

మూర్ఖులు—భోగకాంత.

కం॥ ఎవ్వనికని నీవిప్పుడు।
నవ్వితివో దెల్పు వారనారీ! యన నా।
ముగ్గురులోపల మూర్ఖుం।
డెవ్వండో వానిజూచి యేనవ్వితనెన్॥

చేను—సత్సభ.

గీ॥ పచ్చికయు దూలగుండ వెంపలియు నాది।
పసికిరానట్టి మొక్కలబట్టితీయు।
నేలనందంద వెలితియై నికరమైన।
పొలముపోలిక నీసభ వెలసె నహాహ॥

అల్లరలేనిసభ.

గీ॥ శలవుదినముల్ల నుద్యోగికలముపోల్కి।
కోటకంబున కాపు నాగలివిధంబు।
ప్రమవనంబున కంసాలియాయుధంబు।
సరణి చేష్టావశిష్టమై సభ వెలింగె॥

సి(దా దేవినికల్పించి బ్రహ్మయిచ్చినవరము.

సీ॥ సత్కాధల్ విను వారి సన్నిధి జేరుము జూదర్లపొత్తుకై జూడకమ్మ।
లలిత విద్యాభ్యాసకుల గూడియుండుము త్రాగుబోతులమది దల

...మ్ము! ఇక మొనర్చెడివారి జతగూడియుండుము చోరుల వెను
వెంటఁ జాకుమ్మ! స్వస్త్రీలగమనించు వారితోఁ గలియుము పర
వధూరతుల కేల్పట్టకుమ్మ!

గీ॥ ఇటుల చెప్పితి వనుచు వేరించకమ్మ!
నావచనములు మదినిడి నడుచుకొమ్మ!
సుఖమొసవ్వుజుమ్మ సద్గతి జాచుకొమ్మ!
దివిజులవినమ్మ మూఁడవిభువికిఁబొమ్మ!

దైవధ్యానమొనరించి మేలొందిన లేడి.

చ॥ వలలను వేఁటకుక్కలను పార్శ్వములందిడి వెన్క నాదవా!
వలనుగ బెట్టి వ్యాధుఁడు కునారసముంగొని గాచియుండెఁ గా!
వలు వలు కాళ్లఁ జట్టి గమించఁబోవరింప దొడఁగాఁగ పాదమా!
వలగొను జాలి నేఁ జకు బారువ నేమియొనర్తు దిక్కునా!
కిలనెవరయ్య నత్కరుణ నేలగదయ్య త్రిలోకనాయకా॥

మ॥ అనియీరీతి కురంగి దైవమునులోఁ సన్నుతింపగా నంత దా!
తీరుగా నర్థముఁ రాఁగ బావకుడు వేజల్లారె నా వ్యాధునున్!
ఘనవిర్ఘాతము చేతఁగూలె విదపన్నాలేయకానీకమున్!
జని సాకంగను గాంచె నీశ్వరకృపాసారంబుచే సౌఖ్యమున్॥

వృద్ధపతి — పతుచునతి సంభాషణ.

తే॥ గీ॥ నాతికో! పూర్ణచంద్రుడ నేనాసుఖంబు!
తెలుపుమీంపమే పడమూరుకి తెలుపుమ్ము!
ఔను శశిముఖులనుమాట యేనెఱుగుదు!
నేను పద్మాక్షినాటనానేరమేమి॥

సంసారులలో అంకెలాడి.

గీ॥ అతడుపుంతరుఁడఖలవిద్యాధికుండు!
మిగుల నేర్పరి సరసుఁడు దగినవాడు!
గాని యొకలోపమున్నట్టి కలదు కాడకు!
...కతనవాడయ్యె పాలతిమిన్న॥

## అప్రమాణస్తుతి.

సీ॥ పరవా రిశ్చంద్రభూవరుడు రాజ్యముసేయుకాలమం దెచ్చోట నూలి తీవు। నలమహీంద్రుడు విన్నాణంబుగా వసుంధర నేల నెచ్చోట దాగితీవు। పృథుచక్రవర్తి పృథ్వీపాలనము సేయ నేప్రదేశంబు నసిగ్గితీవు। పాండవాగ్రజమహీపాలుడుర్వీపాలనము సేయ నెచ్చోట నసిలితీవు।

గీ॥ కలియుగంబున విచ్చేసి ఖలులజాసి।
కలిమిదనముసేయ తుద నరకముబ్రోయ।
నీకెలగుణమ్ము నాదరిరాకమమ్మ।
అప్రమాణమ్ము బుధులకాద్యగ్రహమ్మ।
మోక [illegible] డెంటుకం పనీనుగరించి.

ఉ॥ గాల [illegible] నేసి వేష [illegible] గల్గలాగసరీతి మెంబరల్।
[illegible] తమంచు వే।
[illegible] జేసి పిత్తు [illegible] లాగ [illegible] మూపవుప్పవిడెంటు కం।
క్రీలిలవిస్తరిల్లి [illegible] పలకేయ నో రమా।
లోల! [illegible] నున్నసమర్థులెవ్వరీ।
కాలము [illegible] బీదవారిపై।
[illegible] లేనిచో ప్రజా।
పాలక [illegible] దురాత్మభంజనా!॥

కం॥ ధరనేజంటులమని మెం।
బరులిచ్చిన సొమ్ముదాచి పంపక కంప్నీ।
దొరగారురకీదుల నే।
మరి పంపగలేదటంచు మాయలబన్నన్।
ఘనత నొందనుద్దేసించిన మూర్ఖులసంగతి.

ఉ॥ ఆరయబొట్టబించిగన నతనముంగనరాని గాన।
విద్యారచనప్రశస్త కవితారసమానగలేని మూర్ఖులి।
ద్ధారుణిలో సభాస్థలిని దంభమునొందనువన్యసించి బం।

గారు మెడల్సినాముల దగ్గై కొనువారికి గొప్పవచ్చునే ॥
పతి పరకాంతారతుండని చింతించెడికులాంగన.

కం॥ ఇరవునగలవస్తువులె ।
వ్వరికిచ్చినగాని తీరుర్చుప్రాణరంబకటా ! ।
వరుడు తనహృదయమున్ బర ।
తరుణులకుంధారపోయ దాళగవశమే ॥

గీ॥ ధరణి నత్కధల్ విన్నంతవఱకు నెదను ।
మనమునీరీతి నడిచినమంచిదనుచు ।
తొలగివచ్చియునాబుద్ధి ద్రోతురకట ! ।
చక్కగా బూదెలో బొర్లుకుక్క పోల్కి ॥

పొడుము—సానిపాప.

గీ॥ పొడుమునకు సానులకు సరిపోల్పవచ్చు ।
లాలనము సేయనత్తి పైనొలలాడు ।
నిఖలద్రవ్యంబుమాపును నిద్ర చెఱుపు !
అవని రసికులు రెంటినినరయగలరు ॥

చ॥ వలవనికాంతకై తిరుగువాడొకమాల ధనంబుగల్గినన్ ।
వలసినవస్తువుల్గొనవివాడొకమాల సభాంతరంబులన్ ।
వలవనిదప్పులన్వెతకువాడొకమాలడుగాక నూరికి ।
న్వాలపలనిల్లుగట్టుకొని యేలుచునుండెడివాడు మాలడే ॥

సంగీతవాంఛలేనిమనుజుడు.

గీ॥ పసులకును పాములకు బసినిసువులకును ।
గానమానందకరమని ఘనులువల్క ।
రట్టిగానమందాసక్తి బుట్టనట్టి ।
మానవుడు మానవుడుగాడు ప్రమానుసముడు ।

సన్యాశియను పేరుగలవేశ్య చెలికత్తెనుజూచి.

కం॥ కన్యామణిమిటుడల్పెద ।
మాన్యతతో నన్నుగూడ మనుజులవర హా

స్తన్యస్వార్థము చేకొని ।
సన్యాసులకేయుకున్న సన్యాసీనటే ॥
పెద్దలమనను వెన్నకన్నమెత్తన.

చ॥ ఘననవనీతమున్ మృగుపుగాభువినెంతురు దానికన్న న।
జ్జనహృదయంబు హెచ్చనుచు జాటెద గారణమేమియంటిరా।
తనకు విపత్తువచ్చునెడ దగ్ధముగాగల దేకమన్య జీ ।
వనములు గష్టముల్వడ ద్రవంబగుగా దె ద్వితీయమో శివా! ॥

మ॥ లలితార్థగ్రహణ ప్రచండ కవితాలంకారులౌ వారి ముం ।
దలలందుయ్యాలలూగుచుండు కవితాతన్వీమణీ! నేడు నీ।
కు లభించెంగద దైవయోగమున మూర్ఖుండున్ రసంబన్న నా।
వలకుంబో యెడివాడు దైవగతిదప్పనన్ శక్యమే ప్రోడకున్ ॥

గీ॥ కామమల బాల్యదశయందు గాళ్లనత్తి ।
యౌవనంబున మొలపైకినివ్వటిల్లి ।
ముసలితనమున నోటను మొనసియుంట ।
సహజమిది యెల్లజీవులాచరణమరయ ॥

ఉ॥ చిత్రజుబాణజోర్వక నిశీధిని రమ్మనిప్రాసితీవు నీ।
యత్తయు నీటజాడ నరయంగలదట్టిదె తోడికోడలో ।
బిత్తరి! నినుగంతు మును పే వరదీసినకత్తి చూడగా ।
గత్తులబోను నీగృహము కంజదళేక్షణ! యెట్లుపత్తునే ॥

శ్రీమాయకపుభర్త—గయ్యాళియగుభార్య సంభాషణ.

మ—గీ॥ అన్నవుడకలేదేమి పాపాత్మురాల!।
ఆ— పాపి నీతండ్రిగాని నే పాపిగాను।
మ— చాలుచాలును ప్రేలెదవేలరండ!।
ఆ— రండ నీతల్లిగాని నే రండగాను।
మ— గేస్తుడనియంద్రు గాన నీగృహమునాది।
ఓసి పోపొమ్ము నాయింటనుండదగవు।

ఆ— తగినయిల్లాలినోట నింటగలహాక్కు ।
నాదిగావున నిటనుండి నడిచిపొమ్ము ।
మ— గంపగయ్యాళితోగూడి కాపురంబు ।
సలుపుచుండుటకన్నను చావుమేలు ।
ఆ— కొంతనాకేమిలేదు లోకులకువెఱచి ।
కంఠమునగల సూత్రమొక్కటియొవిడుతు ।

లుబ్ధాగ్రేసరులసంగతి.

ఆ॥ గీ॥ లోభివానిసొమ్ము లోలోనవృద్ధియై ।
ఇంచుకైన లాభమెవ్వరికిని ।
లేక క్షీణమౌను లోకంబునంగల ।
బాలవిధవచనులు గూలినట్లు ॥

ఉ॥ ధనమధికంబుగూర్చి తగుదానము భోగముసేయకుండు లో ।
భిని పెను-చీపురంచు పృథివింగలపెద్దలు వాడుచుంద్రు కా ।
రణమిలరాల్చు గింజలనురాశియొనర్చుచు నుండుగాసి తా ।
డినునె తదీయబీజవితతిం దలపోయగ్రబాణమిత్రమా ? ॥

నారదుడు శ్రీశంకరునితో.

సీ॥ ఉత్ప్రేక్షతో బోయమున్నట్టుజెప్పిన నాచురల్లనియెడి టీచరొ
కడు । ద్రాక్షపాకమున గైతముసెప్ప దాని సింపిలుస్టైలుగావను
ప్లీడరొకడు । లలితాంగి రాగమాలాపింపగావిని బేగడ యనెడి
యుద్యోగియొకడు । అపలయలేకుండ నాదితాళమువేయ జంపె
తాళంబను శాస్త్రియొకడు ।
గీ॥ ధరణిలోపలనిటువంటి సరసులుండ ।
సుకవిసంగీత విద్వాంసనికరమునకు ।
కటకటా తగుగౌరవంబెటులగలుగు ।
నంగసంభమదనాశ ! యభ్రకేశ ! ॥

నోరున్నదలగాచును.

మేక సింగముల సంభాషణ.

సిం—గీ॥ ఎవ్వడవు నీవు
మే— మేకల నేలువాడ।
సిం— నామమెయ్యది
మే— సింబోతు
సిం— నాగృహామునః। నేలయుండుట
మే— ఇరువది యేనుగులను।
పులులునూరింటి నొకసింగమును భుజించి।
గడ్డమంతయుగొరిగింప గట్టివ్రతము।
పూనివచ్చితి
సిం— కావుమోపుణ్యమూర్తి।
అనుచు వాలంబుముడిచి సింహంబుసనియె॥

గుర్నయపట్నము.

గ్రామస్థుడు బాటసారి ప్రసంగము.

బా—గీ॥ అయ్యా! యీయూరులోన మహాత్ములెవరు।
గ్రా— తాటిచెట్లులె
బా— పరిమంచిదాతలెవరు।
గ్రా— చాకలులెవగల్బట్టలుచక్క జేసి।
వచ్చిరాత్రినిచ్చుటను
బా— విద్వాంసులెవరు।
గ్రా— అన్యకాంతలబరవిత్తమపహరింప।
నల్లవారలు విద్వాంసు
బా— లేవిధమున
జీవనముసేయుచుంటివో జెపుమ సచివ!।
గ్రా— విప్రక్రిమిన్యాయముననుజీవింపుచుంటి॥

### కాలమహిమ.

సీ॥ మేదినిలో రిఫార్మేషనువృద్ధియై వారకామినుల గర్వంబుద్రోసె
అలరైనుమిల్సు ధాన్యముదంచి జీవించుబీదల నోటిలో జెడ్డవేసె
ముద్దుగబాడు గ్రామోఫోనులరుదెంచి గాయకశ్రేష్ఠుల వాయి
మూసె। రమణీయమగువట్టి డ్రామాలువిచ్చేసి స్కూలుపిల్లల
యిండ్లగూలదీసె।

గీ॥ కడుపుజించినవతుర జ్ఞానమైన।
లేని హరిదాసులీభువిలోన వెలసి।
గరిటిభాగవతులమంటగలిపినా।
కటకటాయేమనందు నీకాలమహిమ॥

అవివేకినిజూచి సువివేకి.

సీ॥ వాయుభక్షణజేసి వర్తించుసర్పంబు జలకణంబుగ్రసించు చాత
కంబు। మితిలేనియాకులు మెసవును మేషంబు ధ్యానింపుచుండు
నిత్యము బకంబు। అప్పులమునుగు వేల్పుడు మీనంబు నుద
మున. గుహనుండు మూషికంబు। బూడిదలోన బొర్లాడు బాలే
యంబు వనములో నంచరించును మెకంబు।

గీ॥ ఇన్ని జేసిన మృగములకేఫలమ్ము।
గలిగె నవివేకులగుమానవులు సతమ్ము।
వ్రతములెన్నిగావింప నిరర్థకమ్ము।
తపమునకు జ్ఞానమే మూలధనమునుమ్ము॥

కం॥ భగవంతునిగుణదోషము।
ల గణింపగవశమె లోకులకు గారణమె।
న్నగ ప్రథమ మనంతమూ బొ।
త్తిగలేదు ద్వితీయమో సుధీజనవినయా!॥

సీ॥ దైవసృష్టిలోనధరణీభుసంబన్న భరియించె సలదాని పాపతేడు।
పాపతే జేదండివాడన్న నతనికంకణముగాధరియించె గరళగళుడు।
గరళకంఠుని గొప్ప. గా దలంచినను మాధవుని వానుకినత్తె వెండి

కొండ। వెండికొండను సరుత్పద్దోగా భావింప లాభ్యున నెత్తె నా రావణుండు।

గీ॥ రావణునివంచె కార్తవీర్యార్జునుండు।
అతినిబడగొల్చెను బలాదగ్నితనయుండు।
జామదగ్నిగర్వముదోలె రామభద్రుడు।
డతడు పరమభక్తులమనోలతనుజిక్కె॥

గోహంగనాభూపతులప్రసంగము.

ఉ॥ చంపితి భూవిభున్నగడు సూనుచేమృతినొందె బాలకున్।
గొంపనువీడి భీతిగొని గోపతిపురమేగి పొట్టకై।
కంపుశరీరమర్థిసతి కైనడ వ్యక్తకోటికమ్మి జీ।
వింపమదీయసూనుడల పిటకవానిచ్చి కన్న మో।
హింపగ పాలుచేపి దనువేటకియుంచి దవాగ్నిలో బ్రవే।
శింపనతండు గాల్చమిని ఛీయనియిచ్చటజేరి సతి పై।
గంపనుబెట్టి పాల్పెరుగుగొళలమొప్పగ నమ్మియాత్మపై।
తెంపుననుంటి మానవపతీ! పగపేటికి చల్లచిందినన్॥

సీ॥ క్షితిలోననరులకు శతవర్షములు మితంబనియెడరది నిశ్చయంబు గాదు। పసితనంబందొ యౌవనమందొ యౌవనాంతెమునందొ లేకవృద్ధదశయందొ। నీటనో జంతువునోటనో పినుబాము కాటునో శత్రువపోటువలనొ। ఇంటియందో నిప్పుమంటయందో లేక పల్లెయందో గొప్పపట్నమందొ।

గీ॥ మరణమేరూఢియనినమ్మి మనుజులెపుడు।
ప్రాణమున్నంతలో దైవపాదపూజ।
నంబుగావించి శాశ్వతానందపదవి।
నరగగొనుటయె జన్మకుసార్థకంబు॥

పరసతీసంగలాభము.

సీ॥ మిత్రాప్తబంధుకళత్రలచేపోటు ధన జనాదరణ నిద్రలకు జేటు।

రోగముల్ద్రుగుల నల్గురిలోన జరుగుబాటు తమ కులాచారపద్ధతికి లోటు। పరలోకసుఖ దేహబల కీర్తులకునోటు। దానమగకువిన్నదాపునేటు। పగవారువిన్నచో బలువురతో జాటు జనపతిగన చెఱసాలపాటు।

గీ॥ పరసతులపొత్తు గోరినవారికెట్టి।
గతులు గలుగక మానవు గానవిట్టి।
చేష్టలనుమాని భార్యలజెట్టబట్టి।
వడుచుటయె మేలు దుర్బుద్ధివిడిచిపెట్టి॥

పిల్లి యేనుగులసంభాషము.

పిల్లి—గీ॥ తలపయినిధూళిదాల్చి యాకులగసింపు।
చుందువేలా వారణాధమా! యూరుబైట
నేను భూపతిశయ్యపై నిద్రజెంది।
అతడుదినుపాత్రలోన క్షీరాన్న మెపుడు।
మెసవుచుందును

ఏను— రాజునామీద నెక్కి
విజయదశమినాడరుదెంచువేళ నతని।
కంటబడుమప్పు నీకెట్టిగౌరవంబు।
జరుగునోచూడు మార్జాలచక్రవర్తి॥

తీరికలేనియుద్యోగికి భార్య జారిణియైన వానియవస్థ.

గీ॥ ఆలిజారిణియైయుండ వ్యవధిలేక।
వ్యాపకముగల్గినటువంటి వానిమనసు।
అన్నమిడవచ్చు పూటకూళ్లమ్మ కట్టి।
నరుమకొను చిన్నమడిబట్ట పరణినుండు।

గౌరి—శంకరునితో.

చ॥ అటుగాక నాలకింపుము మహానట! భిక్షుకులాట సాటిభా।
మలు నసదూటికట్టి పనిమానుడు సేద్యముమంచి వృత్తివే।

మలయుక నేగి వేశిన రమాప్రియుడుర్విని సీరపాణి నా ।
గలిని యమునందుదున్న నలకావతి బీబచయంబొసంగు మా ।
జల వృషభత్రిశూలములు వజ్జనెయున్నవి వాటి నారుమో ।
మలకొమరుండు మేవు వల భోజనవస్తులేను దెత్తు నా ।
పలుకులగారవించి యిటుపై కృపి జేయుడటంచుబల్కు బూ ।
ములు యొకిమీాదు వల్లెయనుచు న్వ్యవసాయము సేయనీకొనెన్ ॥

దుష్టప్రభుదర్శనలాభము.

కం॥ పిల్లల శేషంబులకున్ ।
బెల్లంబని నామమింట విని చీమలు పే ।
వెళ్లిన నట్టిఫలంబో ।
కల్లరిప్రభు నాశ్రయింప గాతత్ఫలమే॥

సాధుసంపర్కము లేనియిల్లు.

గీ॥ వసుధనేయింట సాధుల పాదధూళి ।
పడునో దానిని ప్రాజ్ఞులుభవనమంద్రు ।
అటులగాకున్న తత్ప్రథమాక్షరంబు ।
లోపముగ నెంచదగినది కాపులార ! ॥

దుర్జనసంగలాభము.

గీ॥ ఛిద్రనరులతోనెయ్యంబు జేసినట్టి ।
ప్రాజ్ఞులకు గొప్పహాని తప్పకఘటిల్లు ।
వారిఘటమునగల ఛిద్రపాత్రసన్ని ।
ధిగల కంచుగంటకు దెబ్బతగిలినట్లు ॥

సమాప్తము.

—:o:—

10368